www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
దసరా శుభాకాంక్షలు

శనివారం | 12-10-2024 | పేజీలు: 8 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) : 21 సంచిక (Issue) : 93 | నల్లగొండ

శ్రీ క్రోధి నామ సంవత్సరం, దక్షిణాయనం, శరదృతువు, ఆశ్వయుజమాసం, శుక్లపక్షం; తిథి: నవమి ఉ. 10.59 తదుపరి దశమి; నక్షత్రం: శ్రవణం తె. 4.25 తదుపరి ధనిష్ఠ; వర్జ్యం: ఉ.9.15-10.47; దుర్ముహూర్తం: ఉ.6.11-7.44; అమృతఘడియలు: రా.6.28-8.00; రాహుకాలం: ఉ.9.00-10.30; సూర్యోదయం: 6.11; సూర్యాస్తమయం: 5.51

Nallagonda | Hyderabad | Mahaboobnagar | Vijayawada | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nizamabad and Bengaluru



BLUE HORIZON MOVIE FACTORY
విజయదశమి శుభాకాంక్షలతో
18నే విడుదల
A PRAVEEN JETTI Film
-1995-
STORY, SCREENPLAY, DIRECTION PRAVEEN JETTI
PRODUCERS
Smt HARIKA JETTI, BURRA MALLESH GOUD (BOTTU), Smt PITLA VIJAYA LAKSHMI
DOP: ARE SANDEEP MUSIC: SAI SRINIVAS EDITING: PANDU
DANCE: KARIA NANDA, MAHESH FIGHTS: VIOLENT VELU
SUCHIN CINEMAS LLP



KROSSWIRE KREATIONS
A FILM BY KALYAN CHAKRAVARTHY
దసరా శుభాకాంక్షలు
FROM TEAM REWIND
IN THEATERS OCTOBER 18
SCREENPLAY, DIALOGUES, PRODUCER & DIRECTOR KALYAN CHAKRAVARTHY
MUSIC ASHIRVAD DOP SHIVARAM CHARAN ACTION DIRECTOR NATRAJ CHOREOGRAPHY RAJ KRISHNA STORY BHARAT CHOUDARY
LYRICS RAVI VARMA AKULA EDITOR THUSHARA PALA SFX ETHIRAJ FINAL MIX RAMA NAIDU STUDIOS DI RAJU REDDY PRO MADHU



DARK HISTORY LEADS TO DEADLY MYSTERY
OCT 18TH RELEASING IN THEATERS
దసరా శుభాకాంక్షలు
THE OBSERVER IS OBSERVED
WRITTEN & DIRECTED BY MANOJ PALLETI
PRODUCED BY P. PADMANABHA REDDY
ADITYA MUSIC



SUBISHI ENTERTAINMENTS
ASIAN SURESH ENTERTAINMENT
దసరా శుభాకాంక్షలు
లగ్గం
THE CRAZIEST WEDDING EVER
WRITTEN & DIRECTED BY RAMESH CHEPPALA
PRODUCED BY VENUGOPAL REDDY
WORLDWIDE RELEASE OCTOBER 25 IN THEATERS
MN BAL REDDY
MANISHARMA
CHARAN ARJUN
BONTHALA NAGESWARA REDDY
KRISHNA ARTS
G. KRISHNNA
SRIDHAR
AJAY SIVA SANKAR
VIVAREDDY POSTERS
ADITYA MUSIC



SMT CHINTA VARALAXMI PRESENTS
SRICHAKRAAS ENTERTAINMENTS
KA PRODUCTIONS
దసరా శుభాకాంక్షలు
SCAN THE QR CODE TO WATCH TEASER
KIRAN ABBAVARAM
క



SVM SRI VEDAKSHARA MOVIES
విజయ దశమి శుభాకాంక్షలు
RANGAPURAM RAGHAVENDRA
MURALI KRISHNA CHINTALAPATI
PRESENTS
COMING SOON
శ్రీ శ్రీ శ్రీ రాజావారు
WRITTEN & DIRECTED BY VEGESNA SATISH PRODUCED BY CHINTHAPALLI RAMARAO (BE)
CO-PRODUCER M. SUBBA REDDY



దసరా శుభాకాంక్షలు
THE DESTROYER
STORY - SCREENPLAY - DIALOGUES - DIRECTION
RAJ THALLURI
PRODUCERS
DR. LAKSHMANA RAO DIKKALA, DR. PRAVEEN REDDY



GUNA HANDMADE FILMS
SMT. RAGINI GUNA PRESENTS
EARLY 2025
euphoria
A GUNASEKHAR FILM
SCAN FOR GLIMPSE
దసరా శుభాకాంక్షలు
PRODUCED BY NEELIMA GUNA
KAALA BHAIRAVA PRAVEEN K POTHAN

www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
దసరా శుభాకాంక్షలు


నల్లగొండ జిల్లా కేంద్రానికి సమీపంలో ఉన్న గంధవారిగూడెంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

పేదలకు కార్పొరేట్ విద్య కోసమే ఇంటిగ్రేటెడ్ స్కూల్స్

మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

•3లో..

శనివారం | 12-10-2024 | పేజీలు: 8 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) : 21 సంచిక (Issue) : 93 | నల్లగొండ

శ్రీ క్రోధి నామ సంవత్సరం, దక్షిణాయనం, శరదృతువు, ఆశ్వయుజమాసం, శుక్లపక్షం; తిథి: నవమి ఉ. 10.59 తదుపరి దశమి; నక్షత్రం: శ్రవణం తె. 4.25 తదుపరి ధనిష్ఠ; వర్జ్యం: ఉ.9.15-10.47; దుర్ముహూర్తం: ఉ.6.11-7.44; అమృతఘడియలు: రా.6.28-8.00; రాహుకాలం: ఉ.9.00-10.30; సూర్యోదయం: 6.11; సూర్యాస్తమయం: 5.51


దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం పోచంపల్లిలోని ఓల్డ్ సిటీ దుర్గా కమిటీ ఆధ్వర్యంలో దుర్గా, శ్రీమహాలక్ష్మీ, గణపతుల మూలమంత్ర హోమం నిర్వహిస్తున్న భక్తులు

విజయీభవ:

నేడు విజయదశమి వేడుకలు ● ముస్తాబైన ఆలయాలు

నరకాసురుడిపై తొమ్మిది రోజుల పాటు పోరాడి అమ్మవారు దశమినాడు విజయం సాధించడంతో ఈ రోజున విజయదశమిగా నిర్వహించడం ఆనవాయితీ. విజయానికి ప్రతీకగా నిలిచే విజయదశమి పర్వదినాన్ని శనివారం భక్తి శ్రద్ధలతో నిర్వహించేందుకు ప్రజలు సన్నద్ధమయ్యారు. ఇప్పటికే ఆలయాల్లో ప్రత్యేక పూజలకు నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. దసరా సందర్భంగా జమ్మిచెట్టుకు పూజలు, పాలపిట్ట దర్శనం కల్పించేందుకు జిల్లా వ్యాప్తంగా ఆలయాల్లో ఏర్పాట్లు చేశారు. దేవాలయాలను మామిడాకులు, బంతిపూలు, విద్యుత్ దీపాలతో అలంకరించారు. అదేవిధంగా పండుగ సందర్భంగా పట్టణాల్లోని మార్కెట్లు కళకళలాడాయి. ప్రధానంగా నూతన వస్త్రాల కొనుగోళ్లతో దుకాణాలు కిటకిటలాడాయి. అదేవిధంగా పండుగకు నగరం నుంచి ప్రజలు పల్లెబాట పట్టడంతో జిల్లాలోని రహదారులపై రద్దీ ఏర్పడింది.

● భువనగిరి టౌన్

•2లో..

● విజయదశమి ప్రజల జీవితాల్లో వెలుగులు నిండాలి



విజయదశమి పండుగ ప్రజల జీవితాల్లో వెలుగులు ప్రసాదించాలి. విజయానికి చిహ్నంగా నిర్వహించే ఈ పండుగను యావత్ రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఆనందోత్సవాలతో నిర్వహించాలి. ప్రజలకు విజయదశమి సందర్భంగా శుభాకాంక్షలు.

గుత్తా సుఖేందర్‌రెడ్డి, శాసనమండలి చైర్మన్

● ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు



దసరా పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో విజయదశమి వేడుకలు నిర్వహించాలి. చెడుపై మంచి సాధించిన సందర్భంగా దశమి నుంచి ప్రజలు జీవితాల్లో వెలుగులు నిండాలి. జిల్లా ప్రజలు విజయదశమి వేడుకలు ఆనందోత్సవాలతో ప్రశాంతంగా నిర్వహించాలి. ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు.

కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, రోడ్లు భవనాలశాఖ మంత్రి

● దుర్గామాత ఆశీస్సులు ఎల్లప్పుడు ఉండాలి



రాష్ట్ర ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలపై దుర్గామాత ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలి. ప్రజలందరూ సుఖ సంతోషాలతో పాడి పంటలతో ఆయురారోగ్యాలతో ఉండాలి. ప్రభుత్వం రాష్ట్ర సమగ్రాభివృద్ధికి పాటుపడుతోంది. ఆరు గ్యారెంటీలు అమలు చేస్తున్నాం. పేదలకు అండగా ఉంటున్నాం. అన్ని రంగాల్లో రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలుపుతాం. సాగు, తాగునీరు, విద్య, వైద్యం, పారిశ్రామిక అభివృద్ధి, సంక్షేమానికి పాటుపడుతున్నాం. వరద బాధితులను అన్ని విధాలా ఆదుకుంటున్నాం. రైతులకు భరోసా కల్పిస్తున్నాం. ఏకకాలంలో రూ.2లక్షల రుణామాఫీ చేశాం.

ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, నీటిపారుదలశాఖ మంత్రి


పూజలు చేస్తున్న సిద్ధగురు రమణానంద మహర్షి

రమణేశ్వరంలో ఆధ్యాత్మిక వెలుగులు

భువనగిరి రూరల్, అక్టోబరు 11: రమణేశ్వరం ఆధ్యాత్మికతతో వెలుగొందుతోందని సిద్ధగురు రమణానంద మహర్షి అన్నారు. మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లి శివారులోని శివశక్తి షిర్డీసాయి అనుగ్రహ పీఠం రమణేశ్వరంలో శుక్రవారం శ్రీచక్ర మహాప్రతిష్ఠ, దేవతామూర్తుల విగ్రహ ప్రతిష్ఠ వేద మంత్రాలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతీ ఒక్కరు భక్తి భావాన్ని అలవర్చుకుంటే శాంతియుత సమాజం నెలకొంటుందన్నారు. 1,023 శ్రీచక్రాల 33 శివలింగాల దేవతా విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.



విజయీభవ:



● నేడు విజయదశిమి వేడుకలు ● రావణాసుర విగ్రహ దహనానికి ఏర్పాట్లు పూర్తి

భువనగిరి టౌన్, అక్టోబరు 11: చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే విజయదశమి వేడుకలకు జిల్లా ముస్తాబైంది. గురువారం ఉత్సాహంగా సద్దుల బతుకమ్మను జరుపుకున్న జిల్లా ప్రజానికం శనివారం దసరాను సంబురంగా జరుపుకునేందుకు సిద్ధమవుతున్నారు. వస్త్ర దుకాణాలతోపాటు లేడీస్ ఎంపోరియమ్‌లు కిక్కిరిసి ఉంటున్నాయి. పండుగను సొంతూరిలో జరుపుకునేందుకు పట్టణాలనుంచి పల్లెలకు వస్తున్న ప్రజలతో రహదారులన్నీ కిక్కిరిసిపోగా ప్రతీ బస్సులో ప్రయాణికులు పరిమితికి మించి ప్రయాణిస్తున్నారు. గూడూరు, పంతంగి టోల్ గేట్ల వద్ద వాహనాలు బారులు తీరుతున్నాయి. ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి దర్శనానికి భక్తులరాక పెరిగింది. అలాగే జిల్లాలోని అన్ని ప్రముఖ దేవాలయాల్లో ఇదే తరహా పరిస్థితి ఉంది. గ్రామాలు, పట్టణాల్లోని పలు ఇళ్లలో ముందస్తుగానే పండుగ వాతావరణం నెలకొనగా, ప్రతీ ఇంటా దసరా జోష్ ఆవహించింది.

సర్వం సన్నద్ధం

దసరా వేడుకలకోసం జిల్లాలోని అన్ని ఆలయాల్లో నిర్వాహకులు ఘనమైన ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే జిల్లా అంతటా దేవీ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా సాగుతుండగా దసరా వేడుకల కోసం కూడా ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లాలోని పలు ప్రాంతాల్లో రాంలీలా ఉత్సవాలను నిర్వహిస్తుండడం సంప్రదాయంగా వస్తున్న విషయం విధితమే. విగ్రహాల తయారీలో కళాకారులు బిజీ బిజీగా ఉన్నారు. భువనగిరిలోని శ్రీరాంతడాక్ భక్తభజన మండలిలో సుమారు 30 ఫీట్లకు పైగా ఎత్తయిన రావణాసుర విగ్రహాన్ని ప్రతిష్ఠించి రాంలీలా ఉత్సవాల్లో దహనం చేయనున్నారు. జిల్లాకేంద్రంతోపాటు భూదాన్‌పోచంపల్లి, చౌటుప్పల్, మోత్కూరు, ఆలేరు, యాదగిరిగుట్ట పట్టణాలతోపాటు పలు గ్రామాల్లో రావణాసుర విగ్రహాన్ని దహనం నిర్వహించనున్నారు. దసరా రోజున ఆలయాల్లో షమీ వృక్ష, ఆయుధ పూజలు నిర్వహించనున్నారు. ఆలయ మూల విరాట్‌లకు అభిషేక పూజలు, అర్చనలు జరుపనున్నారు. ఆలయాలను విద్యుత్‌దీపాలు, పువ్వులు, మామిడి తోరణాలతో అలంకరిస్తున్నారు. వేలాదిగా ఆలయాలను సందర్శించనుండడంతో అందుకనుగుణంగా ఆలయ కమిటీలు ఏర్పాట్లు చేస్తున్నాయి.

పెరిగిన మద్యం విక్రయాలు

జిల్లాలోని అన్ని మద్యం దుకాణాల్లో రెండు రోజుల ముందు నుంచే విక్రయాలు ఊహించని స్థాయిలో పెరుగగా దసరా రోజున మరింతగా పెరుగనుంది. మాంసం విక్రయాల కోసం సంబంధిత యజమానులు పలు ప్రాంతాల నుంచి ఇప్పటికే పెద్ద సంఖ్యలో గొర్రెలు, మేకలు, కోళ్లను దిగుమతి చేసుకున్నారు. దసరా రోజు విక్రయాలకోసం ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నారు. మద్యం దుకాణాల నిర్వాహకులు కూడా భారీగా మద్యం నిల్వలను పెంచారు. దసరా వేడుకలకు అవాంతరం కలుగకుండా పోలీసులు జిల్లా అంతటా ప్రత్యేక బందోబస్తు నిర్వహిస్తున్నారు.



భువనగిరిలో బాణసంచా దుకాణంలో కొనుగోళ్ల సందడి

విజయదశమి శుభాకాంక్షలు



జిల్లా ప్రజలంతా విజయదశమి పండుగను ఘనంగా జరుపుకోవాలి. ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి. అమ్మవారి కరుణతో విజయాలు మీ సొంతం కావాలి.

మాజీమంత్రి గుంటకండ్ల జగదీ‌ష్‌రెడ్డి

పట్నం నుంచి పల్లెకు పయనం

చౌటుప్పల్ టౌన్, కేతేపల్లి, బీబీనగర్, కోదాడ రూరల్, అక్టోబరు 11: ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని జాతీయ రహదారులపై దసరా సందడి నెలకొంది. పండుగను సొంతూళ్లలో జరుపుకునేందుకు పట్నం నుంచి పల్లెకు పయనమవుతున్నారు. దీంతో యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణంలోని 65వ నెంబరు జాతీయ రహదారి శుక్రవారం రద్దీగా మారింది. ఈ నెల 12వ తేదీన జరిగే దసరా పండుగకోసం హైదరాబాద్‌లో నివాసం ఉంటున్న ప్రజలు సొంతూళ్లకు క్యూ కట్టారు. శనివారం పండుగ, ఆదివారం సెలవు రోజు కావడంతో ఆంధ్రప్రదేశ్‌లోని జిల్లాలకు చెందిన ప్రజలు సొంతూళ్లకు చేరుకుంటుండడంతో జాతీయ రహదారి వాహనాలతో కిక్కిరిసిపోయింది. హైవేతోపాటు చౌటుప్పల్ పట్టణంలోని సర్వీస్ రోడ్డు సైతం వాహనాలతో నిండిపోయింది. పట్టణ ప్రజలు హైవే, సర్వీస్ రోడ్డులో తిరగలేని పరిస్థితి నెలకొంది. చౌటుప్పల్ ఏసీపీ మధుసూదన్‌రెడ్డి పర్యవేక్షణలో పోలీసులు జాతీయ రహదారిపై పెట్రోలింగ్ నిర్వహిస్తూ వాహనాలు ట్రాఫిక్‌జామ్ కాకుండా తగిన చర్యలు తీసుకుంటున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని హైదరాబాద్-వరంగల్ జాతీయ రహదారిపై దసరా రద్దీ పెరిగింది. బీబీనగర్ మండలం గూడూరు టోల్‌ప్లాజాకు వాహనాల తాకిడి పెరిగింది. టోల్‌ప్లాజా వద్ద ఇరువైపుల 12 టోల్‌గేట్లు ఉండగా హైదరాబాద్ వైపు 6, వరంగల్ వైపు 6 గేట్లు ఉన్నాయి. వాహనాల రద్దీ కారణంగా హైదరాబాద్ నుంచి వరంగల్ వైపు గల 6గేట్లకు అదనంగా మరో 2 గేట్లు తెరిచి వాహనాలను పంపారు. ఒక్కో వాహనం టోల్‌గేటు దాటే సరికి 15నుంచి 30సెకన్లు సమయం పడడంతో వాహనాలు బారులు తీరి కిలోమీటరు మేర నిలిచిపోయాయి. సాధారణ రోజుల్లో 19వేల నుంచి 21 వేల వాహనాలు రాకపోకలు కొనసాగిస్తుండగా దసరా సందర్భంగా వరంగల్ వైపు శుక్రవారం రోజున 23వేల నుంచి 25వేల మధ్యన వాహనాలు టోల్‌గేటు మీదుగా వెళ్లాయని టోల్‌ప్లాజా సిబ్బంది తెలిపారు. అదే విధంగా చౌటుప్పల్ మండలం పంతంగి టోల్‌ప్లాజా నుంచి సాధారణ రోజుల్లో 35వేల వాహనాలు వెళుతుండగా, శుక్రవారం పండుగ రద్దీ దృష్ట్యా 48వేల వాహనాలు ఇరువైపులా వెళ్లినట్లు టోల్‌ప్లాజా అధికారులు తెలిపారు. అదే విధంగా నల్లగొండ జిల్లా కేతేపల్లి మండలం కొర్లపహాడ్ టోల్‌ప్లాజా నుంచి సాధారణంగా 25వేల వాహనాలు వెళుతుండగా, శుక్రవారం 35వేల వాహనాలు వెళ్లినట్లు అధికారులు తెలిపారు.

రద్దీగా కొర్లపహాడ్ టోల్‌ప్లాజా

నల్లగొండ జిల్లా కేతేపల్లి మండలం కొర్లపహాడ్ టోల్‌ప్లాజా వద్ద దసరా సందడి నెలకొంది. తెలంగాణతోపాటు ఏపీలోని వివిధ ప్రాంతాలకు హైదరాబాద్ నుంచి బయల్దేరిన వాహనాలతో శుక్రవారం 65వ నెంబర్ జాతీయ రహదారి రద్దీగా మారింది. ఉదయం నుంచి మొదలైన రద్దీ సాయంత్రానికి మరింత అధికమైంది. హైదరాబాద్‌లో నివసించే వారు విజయవాడ, విశాఖపట్నం, రాజమండ్రి, తిరుపతి, కాకినాడ, గుంటూరు ప్రాంతాలతోపాటు తెలంగాణలోని ఖమ్మం, భద్రాచలం, కొత్తగూడెం, సూర్యాపేట, కోదాడ ప్రాంతాలకు చెందిన వారు కార్లు, ఆర్టీసీ, ప్రైవేటు బస్సుల్లో స్వగ్రామాలకు తరలి వెళుతున్నారు. వీటికి రహదారిపై వెళ్ళే భారీ లారీలు, ఇతర వాహనాలు తోడవడంతో రహదారిపై వాహనాల సంఖ్య అధికమైంది. కేతేపల్లి మండలంలోని కొర్లపహాడ్ శివారులో గల టోల్‌ప్లాజా వద్ద వాహనాలు బారులు తీరాయి. వాహనాల రద్దీకి అనుగుణంగా టోల్‌ప్లాజా నిర్వాహకులు విజయవాడ వైపు వెళ్లే వాహనదారులు టోల్ చెల్లింపులకు అదనపు కౌంటర్లను కేటాయించాల్సి వచ్చింది. టోల్‌ప్లాజాలోని 12కౌంటర్లలో విజయవాడ వైపు వెళ్లే వాహనాలకు ఏడు, హైదరాబాద్ వైపు వెళ్లే వాహనాలకు ఐదు కౌంటర్లు ఏర్పాటు చేశారు. అయినా విజయవాడవైపు వెళ్లే కార్లు, ఆర్టీసీ, ప్రైవేటు ట్రావెల్స్ బస్సులు అధిక సంఖ్యలో వస్తుండడంతో పలుమార్లు టోల్‌ప్లాజా వద్ద ట్రాఫిక్ స్తంభించింది. ఎన్‌హెచ్ఏఐ సిబ్బంది టోల్‌ప్లాజా వద్ద మకాంవేసి రాత్రి పొద్దుపోయే వరకూ వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించారు. మామూలు రోజుల్లోనే రద్దీగా ఉండే ఈ రహదారిపై విరామం లేకుండా వెళ్తున్న పండగ వాహనాలతో జాతీయ రహదారి వెంట గల మండలంలోని కొర్లపహాడ్, కేతేపల్లి, చీకటిగూడెం, ఉప్పలపహాడ్ గ్రామాల ప్రజలు ఆయా గ్రామాల్లోని జంక్షన్ల వద్ద రోడ్డు దాటేందుకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. జాతీయ రహదారిపై వాహనాల సంఖ్య పెరగడంతో రోడ్డు వెంట ఉన్న దాబా హోటళ్లలో సందడి నెలకొంది. సూర్యాపేట జిల్లా కోదాడ మండలంలోని రామాపురం క్రాస్‌రోడ్డు చెక్‌పోస్టు వద్ద తెలంగాణ-ఆంధ్రా సరిహద్దుగా ఉన్న పాలేరు బ్రిడ్జి ఇటీవల వరదలకు కూలిపోవడంతో మరో బ్రిడ్జి నుంచి ఇరువైపులా రాకపోకలు సాగిస్తున్నారు. అటు ఆంధ్రా పోలీసులు, ఇటు తెలంగాణ పోలీసులు తమ సరిహద్దు ప్రాంతాల్లో వాహనాలను క్రమబద్ధీకరిస్తున్నారు.



భువనగిరి బస్టాండ్ నుంచి వెళుతున్న కుటుంబ సభ్యులు



నల్లగొండ జిల్లాకేంద్రంలో రద్దీగా మారిన ప్రకాశం బజార్

చెర్వుగట్టు ఆలయ వేళలు

ఉదయం: 5.00 గంటలకు తెరుస్తారు
సుప్రభాత సేవ మరియు నాదస్వరం: ఉదయం 5.00 నుంచి 5.30 వరకు
నిజాభిషేకం: ఉదయం 5.30నుంచి 6.30గంటల వరకు
దర్శనాలు: ఉదయం 6.30గంటల నుంచి 12గంటల వరకు
నివేదన: మధ్యాహ్నం 12.00 గంటలకు మహానివేదన
దర్శనం: 12.10నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు
మూసివేత: మధ్యాహ్నం ఒంటి గంటకు మూసివేత
సాయంత్రం: 3గంటలకు తెరుచుకోనున్న ఆలయం
దర్శనాలు: సాయంత్రం 3గంటల నుంచి రాత్రి 7.30 గంటల వరకు దర్శనాలు
ద్వార బంధనం: సాయంత్రం 7.30 గంటలకు ప్రదోశకాల పూజలు మహా ఫల నివేదన, హారతి అనంతరం ద్వార బంధనం

● నార్కట్‌పల్లి

నిత్యపూజా కైంకర్యాలు

ఉదయం 3.30 గంటలకు ఆలయాన్ని తెరుస్తారు
సుప్రభాతసేవ: ఉదయం 3.30నుంచి4.30వరకు
ఆరాధన: 4-4.30 వరకు, **బాలభోగం:** 4.30-5.15వరకు
నిజాభిషేకం: 5.15 నుంచి 6.15 గంటల వరకు
సహస్రనామార్చనలు: 6.15నుంచి 7గంటల వరకు
రాజభోగం: 12.00నుంచి ఒంటి గంట వరకు, మధ్యాహ్నం 1-4 వరకు సర్వ దర్శనాలు.
తిరువారాధన: సాయంత్రం 7నుంచి7.0గంటల వరకు
సహస్రనామార్చన: రాత్రి 7.30నుంచి 8.15గంటల వరకు
రాత్రి నివేదన: రాత్రి 9:30 గంటల నుంచి 9:45 వరకు
శయనోత్సవ దర్శనం: 9.30- 9.45 ద్వార బంధనం
ఉచిత దర్శనం: ఉదయం 7 నుంచి 9 గంటల వరకు తిరిగి సాయంత్రం 5-7 రాత్రి 8.15-9 గంటల వరకు
వీఐపీ వేళలు: ఉదయం 9-10, సాయంత్రం 4-5వరకు..

భువనగిరి అర్బన్

చికెన్ ధరలు

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.148	220	250
సూర్యాపేట	రూ.135	200	230
నల్లగొండ	రూ.134	200	224

సాగర్ సమాచారం

పూర్తిస్థాయి నీటి మట్టం	590.00 అడుగులు
టీఎంసీలు	312.0450
ప్రస్తుత నీటి మట్టం	589.60 అడుగులు
టీఎంసీలు	310.8498
ఎడమకాల్వకు నీటి విడుదల	9,166
కుడికాల్వకు	9,633
విద్యుత్ కేంద్రం ద్వారా	28,867
సాగర్‌కు నీటి రాక	65,639
ఎస్ఎల్‌బీసీ ద్వారా	2,400 క్యూసెక్కులు
అవుట్‌ఫ్లో	50,466 క్యూసెక్కులు

- నాగార్జునసాగర్

పులిచింతల ప్రాజెక్టు

పూర్తిస్థాయి నీటి నిల్వ	45.77 టీఎంసీలు
ప్రస్తుత నీటి నిల్వ	45.15 టీఎంసీలు
పులిచింతలకు నీటి రాక	37,554
నీటి విడుదల	30,251

- మేళ్లచెర్వు

మూసీ నీటిమట్టం

పూర్తిస్థాయి నీటి మట్టం	645 అడుగులు
టీఎంసీలు	4.46
ప్రస్తుత నీటి మట్టం	644.50 అడుగులు
టీఎంసీలు	4.33
ఇన్‌ఫ్లో	1408.96 క్యూసెక్కులు
ఔట్‌ఫ్లో	1408.96 క్యూసెక్కులు

- కేతేపల్లి

ఆడపిల్ల పుడితే రూ.5వేల ఆర్థికసాయం



మల్కాపూర్‌లో మేనిఫెస్టో విడుదల చేస్తున్న కొడారి లతా మల్లేశ్

- **గ్రామస్థులందరికీ ఫ్లోరిన్ రహిత నీరు**
- **ఒక్క అవకాశం ఇస్తే 10 తరాలకు గుర్తుండే అభివృద్ధి చేస్తా**
- **సర్పంచ్ ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేసిన యువ నాయకురాలు**

తుర్కపల్లి, అక్టోబరు 11: సర్పంచ్‌గా ఒక్కసారి అవకాశం ఇస్తే 10 తరాలపాటు గుర్తుండి పోయేలా అభివృద్ధి చేస్తానని యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన కొడారి లతా మల్లేశ్ చెబుతున్నారు. ఇంటర్మీడియెట్ పూర్తి చేసిన లత భర్త మల్లేశ్ 'ఉపాధి' హామీ ఫీల్డ్ అసిస్టెంట్‌గా పనిచేస్తూనే మూడున్నర ఎకరాల్లో వ్యవసాయం చేస్తున్నాడు. ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. సర్పంచ్‌లు మారుతున్నా అభివృద్ధి జరగటం లేదని భావించిన ఆమె ఎన్నికల్లో పోటీచేసి సర్పంచ్‌గా గెలిచి అభివృద్ధి చేస్తామంటున్నారు. ఇందులో భాగంగా ఈ నెల 10వ తేదీన సర్పంచ్ ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేశారు. గ్రామంలో చేపట్టబోయే అభివృద్ధి పనులకు సంబంధించి ఈ యువ నాయకురాలు సర్పంచ్‌గా పోటీ చేయనున్నట్లు తెలిపారు. ఆ మేనిఫెస్టోలో పేర్కొన్న అంశాలిలా ఉన్నాయి. 'గ్రామస్థులందరికీ ఫ్లోరిన్ రహిత నీటిని అందించడానికి గ్రామంలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తాం. గ్రామంలో ప్రతి ఇంటికీ నీరు ఉచితం, గ్రామంలో ఎవరైనా చనిపోతే కులమతాలకు అతీతంగా మృతుని కుటుంబానికి రూ.20వేలు ఆర్థిక సాయం అందజేస్తాం. దహనసంస్కారాల కోసం ఉచితంగా ఫ్రీజర్, వైకుంఠ రథం అందిస్తాం. గ్రామంలో ఏ కుటుంబంలోనైనా ఆడపిల్ల జన్మిస్తే రూ.5వేలు ఆర్థిక సాయం అందజేస్తాం. వృద్ధాప్యంలో ఉన్న ఒంటరి మహిళలు, పురుషులకు ఆసరా నిలయం ఏర్పాటు చేస్తాం. ఎస్సీ, బీసీ కులాలకు వేరువేరుగా కమ్యూనిటీ హాల్స్ నిర్మిస్తాం. నిరుద్యోగ ఆడపడుచుల కోసం 30 కుట్టు మిషన్లు ఏర్పాటు చేసి, నిరంతరాయంగా ఉచితంగా శిక్షణ కేంద్రం ఏర్పాటు చేస్తాం. గ్రామంలో నిరంతర బస్తీ దవాఖాన, గ్రంథాలయం ఏర్పాటు, విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, సాంకేతిక పరిజ్ఞానం అందించేందుకు కావాల్సిన పరికరాలను ఉచితంగా అందజేస్తాం. ముదిరాజ్‌లు చేపలు పెంచుకోవడానికి చెరువులపై పూర్తి అధికారం కల్పిస్తాం. గ్రామంలో మిగిలి ఉన్న గ్రామ దేవతలకు గుళ్ల నిర్మాణంతో పాటు ప్రతి యేటా వైభవంగా బోనాల ఉత్సవాలు, బతుకమ్మ వేడుకలు నిర్వహించేందుకు అన్ని వసతులు కల్పిస్తాం' ఎన్నికల మేనిఫెస్టోను ప్రకటించింది. ఈ మేనిఫెస్టో సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది.



సూర్యాపేట జిల్లా మేళ్లచెర్వులోని కనకదుర్గా ఆలయంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా డ్రై ఫ్రూట్స్‌తో అమ్మవారి విగ్రహాన్ని అలంకరించిన భక్తులు

ఆధ్యాత్మికం.. ఆరోగ్యం కలబోత కోలాటం

● వీటీనగర్‌లో కోలాటంపై మహిళల ఆసక్తి

చింతపల్లి, అక్టోబరు 11: నేటి సాంకేతిక కాలంలో శారీరక శ్రమ తక్కువగా ఉంటోంది. ఈ క్రమంలో అందరినీ అనారోగ్యాలు చుట్టుముడుతున్నాయి. దీంతో ఆరోగ్య పరిరక్షణ కోసం వివిధ మార్గాలను అనుసరిస్తున్నారు. ఆరోగ్యంతో పాటు ఆనందాన్ని, ఆధ్యాత్మికతను పెంపొందించే కోలాటంపై మహిళలకు ఇటీవల ఆసక్తి పెరిగింది. నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం వేంకటేశ్వరనగర్(మాల్)కు చెందిన మహిళలు కోలాటంపై ఎక్కువగా ఆసక్తి చూపిస్తున్నారు. వివిధ ఉత్సవాల్లో కోలాటం ఆడుతూ అటు ఆధ్యాత్మిక చింతనలో మునిగిపోతున్నారు. ఎటువంటి లాభాపేక్ష ఆశించకుండా వివిధ ప్రాంతాల్లో జరిగే ఉత్సవాల్లోనూ కోలాటం ఆడుతూ తమ ఆసక్తిని చాటుతున్నారు. కోలాటంలోని మాధుర్యం తమను ఈ వైపునకు నడిపిస్తుందని మహిళలు పేర్కొంటున్నారు. ఆధ్యాత్మిక ఉత్సవాల్లో కోలాట ప్రదర్శన మనసుకు ఎంతో ప్రశాంతతను చేకూరుస్తుందని, ఆరోగ్యపరంగా ఎంతో మేలు చేస్తుందంటున్నారు. కోలాట ప్రదర్శన సమయంలో ఏదో తెలియని సంతోషం తమలో మానసిక ఆనందాన్ని పెంపొందిస్తుందంటున్నారు.



కోలాటం వేస్తున్న వీటీనగర్ మహిళలు

● జానపదానికి ఆధ్యాత్మిక సొబగు



జానపద కళకు ఆధ్యాత్మిక సొబగులద్ది ప్రదర్శనలు ఇవ్వడం అన్నివర్గాలను ఆకట్టుకుంటోంది. మూడేళ్లుగా ఈ కళాభ్యాసన చేస్తున్నా. కోలాటంతో వ్యాయామం జరిగి శరీర బరువు తగ్గింది. మానసిక ఉల్లాసం కలుగుతోంది. ఇంటిలో పనులు ఎలాంటి చికాకు లేకుండా చేసుకోగలుగుతున్నా. ఈ విషయంపై కుటుంబసభ్యుల ప్రోత్సాహం బాగుంది.

- కొండూరి శ్రీదేవి, గొడుకొండ్ల మాజీ సర్పంచి

● పురుషులకు ధీటుగా మహిళలు



నేటి సమాజంలో పురుషులకు ధీటుగా మహిళలు అన్నిరంగాల్లో ప్రతిభ కనబరుస్తూ స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాం. కోలాట ప్రదర్శనతో జీవితంలో ఎదురయ్యే కష్టాలు కూడా తొలగిపోతాయి. కోలాటంలో ప్రతిభ చాటిన వ్యక్తులను గుర్తించి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పురస్కారాలు పొందడానికి కృషి చేస్తా.

కొండూరి భవాని, చింతపల్లి మాజీ ఎంపీపీ

శరీరం తేలికగా మారింది



చింతపల్లి మండలం వేంకటేశ్వరనగర్ కొండపై నెలకొన్న శ్రీవేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో హైదరాబాద్‌కు చెందిన గణేష్(గురువు) మాకు కోలాటం గురించి పరిచయం చేశారు. భజనలో పాటలు పాడితే ఎంతో ఆయాసం, బద్ధకంగా అనిపించేది. ఇప్పుడు అలాంటివేవీ లేవు. మార్చిలో స్వామి వారి బ్రహ్మోత్సవాలు, దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు, గణపతి, అయ్యప్పస్వామి ఉత్సవాల్లో మేమందరం చక్కగా కోలాట ప్రదర్శన ఇచ్చాం. ఈ కళతో ఆధ్యాత్మికతో పాటు శారీరక ఉల్లాసం కలుగుతోంది.

- రాచమళ్ల భార్గవి, వేంకటేశ్వరనగర్.

ఇష్టపడి నేర్చుకున్నాం



ఐదేళ్ల కిందట చింతపల్లి, కొండమల్లేపల్లి, దేవరకొండలో నిర్వహించిన శ్రీ సాయినాథుడి ఆలయాల్లో నిర్వహించిన ప్రత్యేక భజన కార్యక్రమంలో కొంత మంది హైదరాబాద్‌కు చెందిన మహిళలు కోలాటం ఆడారు. దీంతో మా పట్టణంలోని ఆర్యవైశ్య మహిళలందరం కోలాటంపై ఎంతో ఆసక్తి పెంచుకుని శిక్షణ పొందాం. ఇప్పుడు భక్తి కార్యక్రమాల్లో పాల్గొంటూ ఆధ్యాత్మికతను చాటుతున్నాం.

- ఇడుకుళ్ల సుచిత్ర, గృహిణి(గొడుకొండ్ల)

పేదలకు కార్పొరేట్ విద్య కోసమే ఇంటిగ్రేటెడ్ స్కూల్స్

● మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నల్లగొండ, అక్టోబరు 11 : పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యనందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తోందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన నల్లగొండ జిల్లాకేంద్రానికి సమీపంలోని గంధవారిగూడెం వద్ద రూ.300 కోట్లతో నిర్మించనున్న రెసిడెన్షియల్ పాఠశాల పైలాన్‌ను ఆవిష్కరించి, భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఆంగ్లం, తెలుగు మీడియాల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. ఈ పాఠశాలల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ పిల్లలందరూ కులమతాలకు అతీతంగా చదువుకోవచ్చని తెలిపారు. పాఠశాలల శంకుస్థాపనతో తెలంగాణకు ఒక రోజు ముందుగానే దసరా పండుగ వచ్చిందన్నారు. రూ.5000కోట్లతో రాష్ట్రంలోని 28 నియోజకవర్గాల్లో మొదటివిడత ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. నల్లగొండలో ఎనిమిది నెలల్లో నిర్మాణం పూర్తి చేస్తామన్నారు.

25 ఎకరాల సువిశాల ప్రదేశంలో పాఠశాలలు

సువిశాల 25 ఎకరాల్లో ఈ పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి వెంకట్‌రెడ్డి వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 10 నెలల్లోనే 70వేల మందికి ఉద్యోగాలు ఇచ్చామని, త్వరలోనే మరికొన్ని ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇవ్వనున్నామని చెప్పారు. రైతుల సంక్షేమంలో భాగంగా ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేశామని, రూ.2లక్షల కన్నా మించి రుణాలు ఉన్నవారి రుణాలు కూడా త్వరలోనే మాఫీ చేస్తామన్నారు. జిల్లాలో ఎస్ఎల్‌బీసీ సొరంగం ద్వారా రెండు పంటలకు సాగునీరు అందించేందుకు, ఎస్ఎల్‌బీసీ టన్నెల్ మిషన్ విడిభాగాలను అమెరికా నుంచి తెప్పిస్తున్నామని తెలిపారు. ఎస్ఎల్‌బీసీ పూర్తయితే రెండేళ్లలో నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరందిస్తామని మంత్రి వెల్లడించారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎడమ కాలువ ద్వారా నీరు వదిలినప్పటికీ కాల్వలో పూడిక కారణంగా చివరి భూములకు నీరు అందలేదు. చివరి భూములకు నీరు అందించాలని సొంత నిధులతో కాలువల్లో మరమ్మతులు చేపట్టినట్లు చెప్పారు. కృష్ణానీటితో జిల్లాలోనిప్రతి ఎకరాకు సాగునీరు అందించి రైతుల కాళ్లు కడిగినప్పుడే తన కల నెరవేరుతుందని అన్నారు. బ్రాహ్మణవెల్లెంల ద్వారా సాగునీరు ఇచ్చేందుకు ఇటీవల రూ.25 కోట్ల విడుదల చేసినట్లు చెప్పారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో చేపట్టిన మెడికల్ కళాశాల పూర్తి చేసేందుకు రూ. 45 కోట్లు మంజూరు చేయించామని పనులు పూర్తయ్యాయని, నవంబర్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రితో ప్రభుత్వ వైద్య కళాశాలను ప్రారంభించనున్నట్లు మంత్రి తెలిపారు. ఇండ్లు లేని పేదవారికి రూ.5 లక్షలతో ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తామని, అన్ని ప్రభుత్వ అభివృద్ధి పథకాలను అందిస్తామన్నారు. రూ.30 వేల కోట్లతో రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణాన్ని చేపడుతున్నామన్నారు. ఎస్పీ శరత్‌చంద్ర పవార్ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రోడ్లు, భవనాల శాఖ సూపరింటెండెంట్ ఇంజినీర్ సత్యనారాయణ రెడ్డి, డీఈ గణేష్, జడ్పీ సీఈవో ప్రేమ్ కరణ్‌రెడ్డి, డీఈఓ భిక్షపతి, డీఆర్‌డీవో శేఖర్ రెడ్డి, నాయకులు గుమ్మల మోహన్‌రెడ్డి, పాశం రాంరెడ్డి, అబ్బగోని రమేష్ పాల్గొన్నారు.

బతుకమ్మ పండుగంటే సీఎంకు భయం


సూర్యాపేటలో విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి

సూర్యాపేట(కలెక్టరేట్), అక్టోబరు 11: బతుకమ్మ పండుగ అన్నా.. బతుకమ్మ పాటలు అన్నా.. సీఎం రేవంత్‌రెడ్డికి భయం పట్టు కుందని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బతుకమ్మ పండుగ ఏర్పాట్లలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. రాష్ట్రమంతా బతుకమ్మ పాటలు, సౌండ్ సిస్టమ్‌లపై నిషేధం విధించడం దారుణమన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నిర్వాకంతో మహిళలంతా నిరుత్సాహానికి గురయ్యారన్నారు. అట్లతద్దె సంస్కృతి వారితో అంటకాగిన రేవంత్ రెడ్డికి బతుకమ్మ ప్రాధాన్యం తెలవదన్నారు. పండుగ ఏర్పాట్లలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, మునిసిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిశోర్, నాయకులు మొరిశెట్టి శ్రీనివాస్, నెమ్మాది భిక్షం, ఉప్పల ఆనంద్, జీడి భిక్షం, బూర బాలసైదులుగౌడ్, ఆకుల లవకుశ, తాహెర్ పాష, బత్తుల జానియాదవ్, బత్తుల రమేష్, సురేష్, రేణుబాబు పాల్గొన్నారు.

●కమిషనర్ ఏకపక్ష నిర్ణయాలు: పాలకవర్గానికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా మునిసిపల్ కమిషనర్ ఏకపక్ష నిర్ణ యాలు తీసుకుంటున్నారని మునిసిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ ఆరోపించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. బతుకమ్మ పండుగ ఏర్పాట్లు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఈ సమావేశంలో నవరాల సత్యనారాయణ, ఆకుల కవిత లవకుశ, కోఆప్షన్‌మెంబర్ స్వరూప పాల్గొన్నారు.

'మునుగోడు' అభివృద్ధే ముఖ్యం


రెసిడెన్షియల్ పాఠశాలకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

మునుగోడు రూరల్ : తనకు పదవి కంటే మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి ముఖ్యమని, అభివృద్ధి విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని మునుగోడు ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం యాద్రాది భువనగిరి జిల్లా మునుగోడు మండలం కల్వకుంట్ల గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల శంకుస్థాపన చేశారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత బీఆర్ఎస్ పాలనలో నియోజకవర్గంలో వైద్యం, విద్య విషయంలో నిర్లక్ష్యానికి గురైందన్నారు. దాన్ని సరి చేయాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. మునుగోడు నియోజకవర్గంలో బెల్ట్‌షాపుల మూసివేస్తుండడంతో ప్రతి నియోజకవర్గంలో ఈవిష యంపై చర్చ జరుగుతుందన్నారు. ప్రజలందరూ బెల్ట్‌షాపుల విషయంలో కఠినంగా వ్యవహరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ నియో జకవర్గ అభివృద్ధి కోసం రాత్రింబవళ్లు ఆలోచన చేస్తున్నానన్నారు. జిల్లా మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి జిల్లా ప్రాజెక్టులు,అభివృద్ధిలో రాజీపడడం లేదన్నారు. నల్లగొండ డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో అదనపు కలెక్టర్ పూర్ణ చంద్రరావు, జడ్పీ సీఈవో శ్రీనివాస్ రావు, డీపీవో మురళీ, ఆర్అండ్‌బీ సత్యనారాయణ రెడ్డి, చండూరు ఆర్డీవో సుబ్రహ్మణ్యం, తహసీల్దార్ నరేందర్, ఎంపీడీవో పూజ, ఎంఈవో రవీందర్, కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పున్న కైలాష్ నేత, మాజీ ప్రజాప్రతినిధులు నారబోయిన స్వరూపారాణీరవి ముదిరాజ్, జాజుల అంజయ్య, పొలగోని సత్యం, వెన్ రెడ్డి రాజు, తాడూరి వెంకట్ రెడ్డి, గుత్తా ఉమా ప్రేమ్ చందర్‌రెడ్డి, కర్నాటి స్వామి, వెదిర మేఘారెడ్డి, చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, దోటి సుజాత వెంకటేశ్వర్లు, పాశం సురేందర్ రెడ్డి, బుజ్జి, ఏవీరెడ్డి, పబ్బురాజు, నర్సిరెడ్డి, వేమిరెడ్డి జితేందర్ రెడ్డి, వట్టికోటి శేఖర్, అనంత వీణ స్వామి గౌడ్, పగిళ్ల భిక్షం పాల్గొన్నారు.

విద్యతోనే సమాజ అభివృద్ధి


తొండ గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సామేల్

తిరుమలగిరి రూరల్, అక్టోబరు 11: విద్యతోనే సమాజం అభివృద్ధి చెందుతుందని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలం తొండ గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన సభలో వారు మాట్లాడారు. ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యతనిస్తూ ఇచ్చిన హామీలనే కాకుండా ప్రజా అవసరాలను బట్టి పథకాలు అమలు చేస్తున్నదన్నారు. ఇంటిగ్రేటెడ్ పాఠశాలను మొదటి విడతలో తుంగతుర్తి నియోజకవర్గాన్ని కేటాయించడం మంచి పరిణామమన్నారు.ఈ పాఠశాలలో 2,500 మంది విద్యార్థులకు 4వ తరగతి నుంచి ఇంటర్ వరకు చదువుకోవచ్చున న్నారు. పాఠశాలల్లో అలాగే నైపుణ్యం పెంపొందించి రాష్ట్ర, దేశ స్థాయి క్రీడాకారులను తయారు చేయవచ్చన్నారు. నియోజకవర్గంలో రూ.13 కోట్లతో సీసీ రోడ్లు నిర్మించామని, మండలానికి జూనియర్ కళాశాల మంజూరు చేయటం జరిగిందన్నారు. రాష్ట్ర ఫైనాన్సియల్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య మాట్లాడుతూ నిత్యం పేదల కోసం పరితపించే సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ సభ్యుడు సంకేపల్లి సుధీర్‌రెడ్డి, అదనపు కలెక్టర్ లత, ఆర్డీవో మాధవరావు, తహసీల్దార్ హరిప్రసాద్,ఎంఈవో శాంతయ్య, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న, మండలాధ్యక్షుడు నరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ జుమిలాల్, జిల్లా నాయకుడు సుంకరి జనార్ధన్, కందుకూరి లక్ష్మయ్య, వీరేష్ పాల్గొన్నారు.

సంకల్పంతో ఏదైనా సాధించొచ్చు : రమేష్‌రెడ్డి



పొట్లపహాడ్ గ్రామంలో ఎస్వీఆర్ ఫౌండేషన్‌ను ప్రారంభిస్తున్న పటేల్ రమేష్‌రెడ్డి, అఖిల్‌రెడ్డి

పెన్‌పహాడ్, అక్టోబరు 11 : సంకల్పంతో ఏదైనా సాధించవచ్చని పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ మండలం పొట్లపహాడ్ గ్రామానికి చెందిన యడవెల్లి సంజీవ రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా, ఆయన జ్ఞాపకార్థం కుమారుడు అఖిల్‌రెడ్డి ఏర్పాటుచేసిన ఎస్వీఆర్ ఫౌండే షన్‌ను పటేల్ రమేష్ రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. ఎస్వీఆర్ ఫౌండేషన్‌ను స్థాపించినందుకు అఖిల్‌రెడ్డి, సౌజన్య దంపతులను ఆయన అభినందించారు. పొట్లపహాడ్‌లో మినరల్ వాటర్ ప్లాంట్ నిర్మిస్తానని హామీ ఇచ్చారు. సంజీవరెడ్డి జ్ఞాపకార్థం నిర్వహించిన పురుషుల కబడ్డీ, మహిళల కోలాటం పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ పూర రామూర్తి,లక్ష్మారెడ్డి, శ్రీధర్‌రెడ్డి, సాన్విక పాల్గొన్నారు.

సేవచేయడంలో సంతృప్తి : వైస్ చైర్మన్ సంపత్‌రెడ్డి



హుజూర్‌నగర్, అక్టోబరు 11: పేదలకు సాయం చేయడంలోనే సంతృప్తి ఉంటుందని మునిసిపల్ వైస్ చైర్మన్ సంపత్‌రెడ్డి అన్నారు. మునిసిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను శుక్రవారం పట్టణంలోని మునిసిపల్ కార్యాలయంలో, ఎన్జీవోస్ కాలనీలో ఘనంగా నిర్వహించారు. రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా సంపత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సమాజ హితం కోసం పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కోతి లింగారెడ్డి, సాయిశరణి, సులువ నాగలక్ష్మీచంద్రశేఖర్, వేముల నాగరాజు, వరలక్ష్మి, వెలిందండ వీరారెడ్డిసరితారెడ్డి, శివ, రమణ, దుర్గ, ఆదిలక్ష్మి, విజయ, హేమలత, పాపయ్య, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, అనంతరాములు, గోపి, అంజయ్య, నవీన్, పాల్గొన్నారు.

ఈదురుగాలులకు నేలకొరిగిన వరి


శెట్టిపాలెం గ్రామ శివారులో నేలకొరిగిన పంట పొలాలు

వేములపల్లి, అక్టోబరు 11 : నల్లగొండ జిల్లా వేములపల్లి మండలంలో రెండు రోజులుగా వీస్తున్న ఈదురుగాలులు, అకాల వర్షం రైతులకు తీవ్ర నష్టం మిగిల్చింది. పంట చేతికందే సమయంలో వరి పొలాలు నేలకొరిగాయి. వేల రూపాయాలు వెచ్చించి సాగు చేసిన పొలాలు నేలవాలడంతో ధాన్యం మొలకెత్తి పంట చేతికందదని దీంతో అప్పుల్లో కూరుకుపోవాల్సి వస్తుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని శెట్టి పాలెం, రావువారిగూడెం, బుగ్గబావిగూడెం, లక్ష్మీ దేవిగూడెం, వేములపల్లి తదితర గ్రామాల్లో పంట నేల కొరిగింది. కాగా అకాల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధని ప్రభుత్వాన్ని కోరారు. మండలంలోని రావువారిగూడెం సమీపంలో నేలకొరిగిన పంట పొలాలను శుక్రవారం ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.25వేల చొప్పున పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రొండి శ్రీనివాస్, వలమల్ల ఎల్లయ్య, కోడిరెక్క వెంకన్న, భిక్షం, సుకన్య, మాధవి, లక్ష్మమ్మ, వెంకన్న పాల్గొన్నారు.

ఎక్సైజ్ దాడులు .. 230కిలోల బెల్లం పట్టివేత


ఎక్సైజ్ అధికారులు స్వాధీనం చేసుకున్న బైక్, సారా కింద నిందితులు

హుజూర్‌నగర్, అక్టోబరు 11 : సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఎక్సైజ్ అధికారులు శుక్రవారం దాడులు నిర్వహించి 230 కిలోల బెల్లం, 20 కిలోల పటిక, 50 లీటర్ల సారా పట్టుకున్నారు. ఎక్సైజ్ సీఐనాగార్జునరెడ్డి శుక్రవారం తెలిపిన వివరాలు ప్రకారం.. చింతలపాలెం మండలం ఎర్రకుంట తండాకు చెందిన ధరావత్‌చంటి బైక్‌పై 80 కిలో బెల్లం, 10 కిలోల పటిక, గగులోతు గోపి బైక్ 100 కిలోల బెల్లం, 10 కిలోల పటిక తరలిస్తుండగా రామాపురం, గుడిమల్కాపురం వద్ద దాడులు చేసి పట్టుకున్నట్లు తెలిపారు. అలాగే మఠంపల్లి మండలం దోనబండతండాకు చెందిన బానోత్ పీక వద్ద 8 లీటర్ల సారా, అదే మండలం కాల్వపల్లి తండాకు చెందిన భుక్యా తేజా 12 లీటర్ల సారాను బైక్‌లపై తరలిస్తుండగా పెదవీడు గ్రామ సమీపంలో పట్టుకున్నట్లు చెప్పారు. చింతలపాలెం మండలం నక్కగూడెం తండాకు చెందిన రూపావత్ వెంకటేష్ బైక్‌పై 14 లీటర్ల సారా తరలిస్తుండగా స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. 6 బైక్‌లు స్వాధీనం చేసుకొని 6 గురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు సీఐ తెలిపారు. ఎస్ఐ దివ్య, వెన్నల, జగన్, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

మద్దిరాల, అక్టోబరు 11: విద్యుదాఘాతంతో పాడి గేదె మృతి చెందింది. సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం ముకుందాపురం గ్రామానికి చెందిన పుప్పాల నర్సయ్య పాడి గేదెను శుక్రవారం తన వ్యవసాయ క్షేత్రంలో మేపుతుండగా విద్యుత్ లైన్ వైర్ తెగి గేదెపై పడడంతో అక్కడికక్కడే మృతి చెందింది. గేదె విలువ సుమారు రూ.70వేలు ఉంటుందని బాధితుడు తెలిపారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు


లబ్ధిదారులకు పట్టా అందజేస్తున్న ఎమ్మెల్యే బీఎల్ఆర్, సబ్ కలెక్టర్

వేములపల్లి, అక్టోబరు11: అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, సబ్ కలెక్టర్ నారాయణఅమిత్ అన్నారు. శుక్రవారం మండలంలోని మొల్కపట్నం గ్రామంలో డబుల్‌బెడ్ రూమ్ లబ్ధిదారులకు పట్టాలను అందజేసి మాట్లాడారు. జిల్లాలో మొట్టమొదటిసారిగా డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పట్టాలను మొల్కపట్నంలోనే అందించినట్లు చెప్పారు. నిర్మాణ సమయంలో ప్రభుత్వం ఒక్కొక్క ఇంటికి రూ.5లక్షలు మం జూరు చేయగా సరిపోక పోవడంతో అదనంగా మరో రూ. 1.25 లక్షలను మంజూరు చేసినట్లు చెప్పారు. దాంతో మొత్తం 25 గృహాలకు రూ.1,25,80,000తో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణం పూర్తి చేసిందన్నారు. అనంతరం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఇకపై ఇండ్లు లేని వారికి డిసెంబర్‌లో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయిస్తామన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ పీడీ రాజ్‌కుమార్, తహసీల్దార్ మహమ్మద్ సాదత్, డీటీ కోటేశ్వరి, మాజీ వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధని, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మాలి కాంతారెడ్డి, మాజీ ఎంపీటీసీ రెమడాల పరశురాములు, నాయకులు రావు ఎల్లారెడ్డి, అంజనేయులు, వెంకన్న పాల్గొన్నారు.

బీజేపీ నేత పాదూరి కరుణ భర్త మృతి


రాంసుందర్‌రెడ్డి(ఫైల్)

మిర్యాలగూడ టౌన్, అక్టోబరు 11: బీజేపీ సీనియర్ నాయకురాలు పాదూరి కరుణ భర్త రాంసుందర్‌రెడ్డి (74) గురువారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. విద్య, రాజకీయ, పారిశ్రామికరంగాల్లో విశేష సేవలందించిన రాంసుందర్‌రెడ్డి మృతి పట్ల జిల్లా ప్రముఖులు, ప్రజాప్రతినిధులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం కుమార్తె అయిన పాదూరి కరుణ బీజేపీలో పలు విభాగాల్లో బాధ్యతలు నిర్వహించారు.

గీత కార్మికుల రక్షణ కవచంతో ఎంతో మేలు

● శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి


నకిరేకల్‌లో రక్షణ కవచం పంపిణీ చేస్తున్న మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్, అక్టోబరు 11 : రాష్ట్ర ప్రభుత్వం కల్లు గీత కార్మికులకు అందజేస్తున్న కాటమయ్య రక్షణ కవచం వారి ప్రాణాలకు ఎంతో మేలు చేస్తున్నదని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. నకిరేకల్ నియోజకవర్గంలోని కల్లుగీత కార్మికులకు శుక్రవారం నకిరేకల్ జడ్పీ హైస్కూల్ ఆవరణలో కాటమయ్య రక్షణ కవచం కిట్లను పంపిణీ చేసి మాట్లాడా రు. గ్రామాల్లో గీత వృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న కార్మికులకు రక్షణ కల్పించాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కిట్లు పంపిణీ చేస్తుందన్నారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ నియోజకవర్గంలో మొదటి విడతలో 208 మంది గీత కార్మికులకు కిట్లు పంపిణీ చేశామన్నారు. ప్రతి గీతా కార్మికుడికి రక్షణకవచం కిట్లను విడతల వారిగా పంపిణీ చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలకు సమాన న్యాయం చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారన్నారు.

నకిరేకల్ మున్సిపల్‌చైర్‌పర్సన్‌గా రజిత బాధ్యతలు

నకిరేకల్ మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఎన్నికైన చౌగోని రజితాశ్రీనివాస్ శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం శాలువాతో సన్మానించి ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో బీసీ కార్పొరేషన్ రాష్ట్ర మాజీ చైర్మన్ పూజార్ల శంభయ్య, మున్సిపల్ కమిషనర్ బాలయ్య, వైస్ చైర్మన్ మురారిశెట్టి ఉమారాణీకృష్ణమూర్తి, ఆరు గ్యారెంటీల మెనిఫెస్టో కమిటీ సభ్యుడు చామల శ్రీనివాస్, నకిరేకల్ ఎక్సైజ్ సీఐ మల్లయ్య పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి : డీఎంహెచ్‌వో


మేళ్లచెర్వులో మందులు పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో

మేళ్లచెర్వు, మునగాల అక్టోబరు 11 : వరుసగా కురుస్తున్న వర్షాలు, వరదల కారణంగా తాగునీరు కలుషితమై సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున వైద్య ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని డీఎంహెచ్‌వో కోటాచలం అన్నారు. మేళ్లచెర్వు, మునగాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. చింతలపా లెం మండల కేంద్రంలో నూతనంగా నిర్మించే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కేటాయించిన స్థలాన్ని పరిశీలించిన డీఎంహెచ్‌వో మండల కేంద్రంలో ఇటీవల విస్తరించిన అతిసార వ్యాధిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. మునగాలలో మినిట్ రికార్డును పరిశీలించి, సిబ్బంది సెలవు పెట్టకుండా విధులకు గైర్హాజర్ కావడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైద్యాధికారి, సీతామహాలక్ష్మి, డాక్టర్ అశోక్‌కుమార్, సీహెచ్‌వో వినోద్‌కుమార్, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

లక్ష్మీనరసింహుడికి సువర్ణపుష్పార్చన


అమ్మవారికి ఊంజల్‌సేవ నిర్వహిస్తున్న అర్చకులు

భువనగిరి అర్బన్, అక్టోబరు 11: యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి సన్నిధిలో శుక్రవారం స్వామివారికి స్వర్ణపుష్పార్చన, అమ్మవారికి ఊంజల్ సేవోత్సవం వైభవంగా నిర్వహించారు. ఆగమశాస్త్ర రీతిలో వేడుకలు నిర్వహించిన పూజారులు వేకువజామున సుప్రభాత సేవతో స్వయంభువులను మేల్కొలిపి, పంచామృతాలు, వేదమంత్ర పఠనాలతో అభిషేకం, తులసీదళాలు, కుంకుమతో అర్చించారు. ప్రాకార మండపంలో హోమం, నిత్యకల్యాణం సంప్రదాయరీతిలో కొనసాగాయి. సాయంత్రం ప్రధానాలయంలో కొలువుదీరిన ఆండాళ్ అమ్మవారికి పట్టువస్త్రాలు, ముత్యాలు, బంగారు ఆభరణాలతో దివ్యమనోహరంగా అలంకరించి సేవలో తీర్చిదిద్దారు. అమ్మవారి సేవను ఆలయ తిరువీధుల్లో ఊరేగించిన అర్చకులు ప్రాకార మండపంలోని అద్దాల మండపం ఊయలలో అధిష్ఠింపజేశారు. అర్చకుల వేదమంత్ర పఠనాలు, ఆస్థాన విద్వాంసులతో మంగళవాయిద్యాలు, మహిళా భక్తుల మంగళ నిరాజనాల మధ్య ఊంజల్ సేవోత్సవం నేత్రపర్వంగా సాగింది. పాతగుట్ట ఆలయంలో నిత్య పూజలు సంప్రదాయ రీతిలో కొనసాగాయి. ఆలయ ఖజానాకు వివిధ విభాగాల నుంచి రూ.14,73,104ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో ఏ.భాస్కర్‌రావు తెలిపారు.

మహిషాసురమర్ధినిగా అమ్మవారు

శివాలయం పర్వతవర్ధిని అమ్మవారి ఆలయంలో తొమ్మిదో రోజు దేవీ శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా మహిషాసురమర్ధినిగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవాల్లో శుక్రవారం మహిషాసురుడనే రాక్షసున్ని సంహరించిన భీకర శక్తి స్వరూపిణి రూపంలో అష్ట భుజములు, అష్ట ఆయుధాలు కలిగి సింహవాహిని, రౌద్ర రూపంలో అమ్మవారిని దర్శించుకుంటే శత్రుభయం ఉండదని భక్తుల విశ్వాసం.

ప్రభుత్వ సహాయ న్యాయవాదుల నియామకం


గోదల వెంకట్‌రెడ్డి, శ్రీధర్‌గౌడ్

మిర్యాలగూడ లీగల్, దామరచర్ల, అక్టోబరు 11 : మిర్యాలగూడ కోర్టు న్యాయవాదులు గోదల వెంకట్‌రెడ్డి, మట్టపల్లి శ్రీధర్‌గౌడ్ ప్రభుత్వ సహాయ న్యాయవాదులుగా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. మిర్యాలగూడ కోర్టుల్లో ప్రభు త్వం తరుపున గోదల వెంకట్‌రెడ్డి(ఏ.జీ.పీ), సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో మట్టపల్లి శ్రీధర్‌గౌడ్(భూసేకరణ ఏ.జీ.పీ) ప్రభుత్వం తరుపున వాదించనున్నారు. నల్లగొండ జిల్లా తిరుమలగిరి(సాగర్) మండలం బోయగూడెం గ్రామానికి చెందిన గోదల వెంకట్‌రెడ్డి 2004 నుంచి మిర్యాలగూడ కోర్టులో న్యాయవాదిగా పనిచేస్తున్నారు. దామరచర్ల మండలం కొండ్రపోల్ గ్రామానికి చెందిన మట్టపల్లి శ్రీధర్‌గౌడ్ గతంలో కూడా ప్రభుత్వ న్యాయవాది (భూసేకరణ)గా పనిచేశారు. వీరి నియామకం పట్ల న్యాయవాదులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు వల్లాల విద్యార్థినులు


వర్షిణీ, శ్రీజ

శాలిగౌరారం, అక్టోబరు 11: నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలం వల్లాల ప్రభుత్వ మోడల్ స్కూల్ లో ఇంటర్ బైపీసీ ప్రథమ సంవత్సరం చదువుతున్న డి.వర్షిణీ, ఎంపీసీ ద్వితీయ సంవత్సరం చదువుతు న్న కె.శ్రీజ రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సంధ్యారాణి శుక్రవారం ఒక ప్రక టనలో తెలిపారు. రంగారెడ్డి జిల్లా తుర్కయంజాల్ ఈ నెలలో జరిగే రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ సీనియర్ ఛాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొంటారని పాఠశాల పీడీ బొడ్డు మల్లేష్ పేర్కొన్నారు.

14న బుద్ధవనంలో 'దమ్మవిజయం' వేడుకలు


నాగార్జునసాగర్ బుద్ధవనం ఏరియల్ వ్యూ

నాగార్జునసాగర్, అక్టోబరు 11: అంతర్జా తీయ పర్యాటక కేంద్రం, ప్రముఖ బౌద్ధ క్షేత్రమైన నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ హిల్‌కాలనీలోని బుద్ధ వనంలో ఈ నెల 14న దమ్మ విజయం వేడుకలను నిర్వహించనున్నట్లు రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఎండీ, బుద్ధవనం ప్రత్యేక అధికారి ఎస్.ప్రకాష్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుద్ధుడి దమ్మ మార్గానికి ఆకర్షితుడైన సామ్రాట్ అశోకుడు ఇకపై దిగ్విజయం స్థానంలో దమ్మ విజయం చేకూరేలా కృషి చేస్తానని శాసనాల ద్వారా ప్రకటించిన సందర్భంగా అక్టోబరు 14న దమ్మ విజయంగా వేడుకలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 10గంట లకు బుద్ధవనంలో మహాస్తూపం దిగువన ఉన్న సమావేశ మందిరంలో సికింద్రాబాద్ మహేంద్రహిల్స్‌లోని మహాబోధి విహార్, మైసూర్ బైలకు ప్పెలోని సెరా బౌద్ధ విహారం నుంచి వచ్చే బౌద్ధాచార్యుల ఆధ్వర్యంలో వేడు కలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమానికి పర్యాటక శాఖ మం త్రి జూపల్లి కృష్ణారావు, పర్యాటకశాఖ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి, ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి, పూజ్య దమ్మ రఖిత హాజరు కానున్నట్లు వివరి ంచారు. వేడుకలను బౌద్ధ అభిమానులు, బౌద్ధ మతస్తులు అందరు హాజరై విజయవంతం చేయాలని ఎండీ కోరారు.

సిమెంట్ పరిశ్రమతో భవిష్యత్ అంధకారమే: టీడీపీ

రామన్నపేట, అక్టోబరు 11: రామన్నపేటలో ఏర్పాటు చేయనున్న ఆదానీ గ్రూపునకు చెందిన అంబుజా సిమెంట్ పరిశ్రమను అడ్డుకోకుంటే ఆ ప్రాంత ప్రజల భవిష్యత్తు అంధకారం అవుతుందని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి రాపోలు నర్సింహ అన్నారు. గురువారం రాత్రి మండలంలోని సిరిపురం గ్రామంలో దుర్గామాత మండపంలో పూజలు చేసిన అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండల ప్రజలందరూ సమష్టి పోరాటంతో సిమెంట్ పరిశ్రమను అడ్డుకో వాలన్నారు. ఈ నెల 15న నిర్వహిస్తున్న అఖిలపక్ష సమావేశానికి అందరూ హాజరు కావాలని 23న నిర్వహించే ప్రజాభిప్రాయ సేకరణను అడ్డుకోవాలని అన్నారు. నాయకులు బడుగు రమేష్, గోశిక చక్రపాణి, రామేశ్వరం, అప్పం లక్ష్మీనర్సు పాల్గొన్నారు.

దానాలన్నింటిలో అన్నదానం గొప్ప

మోత్కూరు, అక్టోబరు 11: దానాలన్నంటిలో కన్నా అన్నదానం గొప్పదని ఎస్ఐ డి.నాగరాజు అన్నారు. శుక్రవారం మండలంలోని పాటిమట్ల గ్రామంలో రాజమాత ఫౌండేషన్ ఆధ్వర్యంలో వృద్ధులకు, విద్యార్థులకు అన్నదానం నిర్వహించారు.

మహిషాసురమర్ధినిగా దుర్గామాత

ఆంధ్రజ్యోతి-న్యూస్‌నెట్‌వర్క్: దుర్గాదేవి నవరాత్రి వేడుకలు భక్తిశ్రద్ధల నడుమ కొనసాగుతున్నాయి. శనివారం అమ్మవారు మహిశాసురమర్ధిని అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. భువనగిరిలో రోజంతా పూజలు కొనసాగాయి. అన్ని మండపాల్లో భక్తుల రద్దీ నెలకొన్నది. శనివారం దసరా రోజున అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉండడంతో అన్ని మండపాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

● బీబీనగర్ పట్టణంలో శ్రీ వేణుగోపాల స్వామి ఆవరణలో, టీచర్స్ కాలనీ రోడ్డులో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపాలను పలువురు సందర్శించి అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తుల సౌకర్యార్థం కాంగ్రెస్ జిల్లా నాయకులు గోళి పింగల్ రెడ్డి అన్న ప్రసాద కార్యక్రమాన్ని



బీబీనగర్‌లో పూజలు నిర్వహిస్తున్న నాయకులు

ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు గోళి పింగల్ రెడ్డి, తాజామాజీ ఎంపీటీసీ గోళి నరేందర్ రెడ్డి, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లగారి శ్రీనివాస్ గుప్తా, ఉత్సవ కమిటీ సభ్యులు ఉన్నారు.

● భూదాన్‌పోచంపల్లి పట్టణంలోని ఓల్డ్ సిటీ దుర్గా కమిటీ ఆధ్వర్యంలో దుర్గా, శ్రీమహాలక్ష్మి, గణపతి మూల మంత్ర హోమం ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో కమిటీ అధ్యక్షుడు అంకం సాయి, మిర్యాల భాస్కర్, వంగూరి భానుచందర్, కట్కూరి లింగస్వామి, చెరుకు వెంకటేష్, చెరుకు శ్రీకాంత్, చేరాల శ్రీకాంత్ పాల్గొన్నారు. భీమనపల్లిలో హోమం నిర్వహించారు.

●ఆలేరు మండల కేంద్రంలోని భరత్‌నగర్‌లో జరిగిన అన్నదాన కార్యక్రమంలో, పటేల్‌గూడెంలో దుర్గా పూజలో ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు.

● యాదగిరిగుట్ట పట్టణ పరదిదిలోని 7వ వార్డులో దుర్గామాత ఆలయంలో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య శుక్రవారం ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ప్రజలు సిరిసంపదలు, సకలసంతోషాలతో ఉండాలని మునిసిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధాహేమెందర్‌గౌడ్, మల్లేష్‌యాదవ్, పేరబోయిన పెంటయ్య, గుండ్లపల్లి భరత్‌గౌడ్ పాల్గొన్నారు.

● మోత్కూరులో విగ్నేష్ యూత్ ఆధ్వర్యంలో జరిగిన కుంకుమ పూజలో మునిసిపల్ కోఆప్షన్ సభ్యురాలు పోలినేని ఆనందమ్మ, సునీత, బుర్ర లక్ష్మీ, కల్లెం అరుణ, దబ్బెటి రాణి, బోయిని యాకలక్ష్మీ, సోని పాల్గొన్నారు.



ఆలేరులో పూజల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ అయిలయ్య

● చౌటుప్పల్ పట్టణంలోని సోమనాథ క్షేత్రంలో మహాచండీయాగాన్ని నిర్వహించారు. రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు మంచికంటి భాస్కర్‌గుప్త, సీహెచ్‌సీ రిటైర్డు సూపరిండెంట్ సికిలమెట్ల రాంప్రసాద్, మునిసిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కాంగ్రెస్ పట్టణ ఇన్‌చార్జ్ మొగుదాల రమేష్ గౌడ్, సోమనాథ క్షేత్రం కమిటీ అధ్యక్షుడు బడుగు నర్సింహ పాల్గొన్నారు.

● భువనగిరి మండలం నాగిరెడ్డిపల్లి శివారులోని శివ శక్తి శిర్డీసాయి అనుగ్రహ పీఠం రమణేశ్వరంలో రమణానందమహర్షి శ్రీచక్ర మహాప్రతిష్ఠలతో, వివిధ దేవతామూర్తులకు ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించారు.

సారా విక్రయిస్తే కఠిన చర్యలు

● ఎక్సైజ్ సీఐలు రాధాకిషన్, నరేందర్

భువనగిరి రూరల్, అక్టోబరు 11: సారా తయారు చేసినా, విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సీఐలు రాధాకిషన్, నరేందర్ హెచ్చరించారు. మంగళవారం భువనగిరి మండలంలోని ఆకుతోట బావి తండా, కాండ్లకుంట తండా, పచ్చర్లబోర్డు తండాలో ఎక్సైజ్ పోలీసులు విస్తృతంగా సోదాలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా గ్రామాల్లో ర్యాలీ నిర్వహించి, మాట్లాడుతూ నాటుసారా ఆరోగ్యానికి అత్యంత హానికరమని గ్రామస్థులకు వివరించారు. సారా తయారు చేసేవారు ఎంతటివారైనా వదిలే ప్రసక్తే లేదన్నారు. వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ గణేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి రూ.4లక్షల ఆర్థిక సాయం

భూదాన్ పోచంపల్లి, అక్టోబరు 11: మండల పరిధిలోని జిబ్లక్‌పల్లి గ్రామానికి చెందిన భువనగిరి బీసీడబ్ల్యూహెచ్ విద్యార్థి చిన్నలచ్చి ప్రశాంత్ ఇటీవల మృతి చెంద గా అతని కుటుంబానికి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సొంతంగా రూ.4లక్షల ఆర్థిక సాయం అందించారు. ఎమ్మెల్యే పంపిన ఆర్థిక సాయాన్ని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాక మల్లేష్‌యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సామ మధుసూదన్‌రెడ్డి, భారత లవకుమార్, అంజయ్యగౌడ్, చింతల శ్రీశైలం, తోట శ్రీనివాస్, బోదాసు ఈదయ్య, కొండూరు వెంకటయ్య, ఆర్ల శంకర్, దాసరి నర్సింహ పాల్గొన్నారు.

వక్ఫ్ బోర్డు టాస్క్‌ఫోర్స్ బృందం పరిశీలన

భువనగిరి టౌన్, అక్టోబరు 11: పీర్ల కొట్టాలు, వాటి అనుబంధ భూములను సంరక్షించే లక్ష్యంతో వక్ఫ్ బోర్డు టాస్క్‌ఫోర్స్ బృందం శుక్రవారం భువనగిరిలో పర్యటించింది. టాస్క్‌ఫోర్స్ తహసీల్దార్ ఎండీ.ఆసిఫ్‌ఖాన్, స్పెషల్ ఆఫీసర్ సయ్యద్ ఇబ్రహీంతో కూడిన బృందం పట్టణంలోని పలు పీర్ల కొట్టాలను సందర్శించి, వాటి స్థితిగతులను పరిశీలించింది. అన్యాక్రాంతం అవుతున్న పీర్ల కొట్టాల అనుబంధ భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించి సంరక్షణకు, కబ్జాకు గురైన భూములను తిరిగి స్వాధీనం చేసుకునేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించారు. త్వరలో మరోమారు పరిశీలనకు వ స్తామని తెలిపారు. జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి యాదయ్య, తహసీల్దార్ శ్రీకాంత్‌రెడ్డి, సయ్యద్‌రజాహుస్సేన్, సయ్యద్‌కల్వేహుస్సేన్, సయ్యద్‌మైదాహుస్సేన్ పాల్గొన్నారు.

'జమిలి'ని వ్యతిరేకించాలి: సీపీఎం

మోత్కూరు, అక్టోబరు 11: సమాఖ్య స్ఫూర్తిని, రాష్ట్రాల హక్కులను హరించే ఒకే దేశం, ఒకే ఎన్నిక అన్న కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకించాలని సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కేరళ ప్రభుత్వం చేసినట్టుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా జమిలి ఎన్నికలు వద్దని అసెంబ్లీలో తీర్మానించాలన్నారు. ఒకే సారి ఎన్నికలు జరపడమంటే పదవీ కాలం ముగియని ప్రజా ప్రతినిధులను, వారిని ఎన్నుకున్న ప్రజలను అవమానించడమేనన్నారు. బీజేపీ రాష్ట్రాల హక్కులను హరించి, నియంతృత్వ పాలన వైపు అడుగులు వేస్తోందని ఆయన విమర్శించారు. పార్టీ మండల కమిటీ సభ్యులు పసునూరు చంద్రారెడ్డి, దడిపెల్లి ప్రభాకర్, కుర్మేటి యాదయ్య పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వైఫల్యంతో అభివృద్ధి శూన్యం

● బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య

యాదగిరిగుట్ట రూరల్, అక్టోబరు 11: ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య వైఫల్యంతో అభివృద్ధి శూన్యమని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య అన్నారు. శుక్రవారం గుట్టలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్యుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమీకృత గురుకులాలు నియోజకవర్గానికి ఎందుకు కేటాయించలేదని, ఏడాది కావస్తున్నా యాదగిరిగుట్టకు రూపాయి కేటాయించలేదని ప్రశ్నించారు. రాష్ట్ర తొలిముఖ్యమంత్రి కేసీఆర్ యాదగిరిగుట్ట అభివృద్ధికి రూ.1400 కేటాయించి ఆలయాన్ని ఎంతో అభివృద్ధి చేశారని కాంగ్రెస్ ప్రభుత్వం రెండుసార్లు అధికారంలోకి వచ్చినప్పటికీ గుట్ట అభివృద్ధికి పైసా కేటాయించలేదని విమర్శించారు. గోదావరి జలాలు మల్లాపురం గ్రామానికి రాకుండ ఎమ్మెల్యేనే అడ్డుకుంటున్నారని, తన స్వంత గ్రామం సైదాపురం గ్రామ చెరువులోకి నీరు రావడానికి గండి చెరువుకు వచ్చే కాలువకు గండి కొట్టడానికి ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. సమావేశంలో మునిసిపల్ వైస్ చైర్మన్ కాటంరాజు, నాయకులు మిట్ట వెంకటయ్యగౌడ్, సాయి, శ్రీధర్ పాల్గొన్నారు.

దేవర 2లో రణ్‌బీర్, రణ్‌వీర్?



ఎన్టీఆర్ కథానాయకుడిగా కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కిన 'దేవర' చిత్రం ఇటీవలే విడుదలై పాన్ ఇండియా స్థాయిలో ఘన విజయం అందుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ చిత్రానికి కొనసాగింపుగా రాబోతున్న 'దేవర 2' చిత్రం గురించి పలు ఆసక్తికర విషయాలను కొరటాల శివ ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. 'దేవర' చిత్రంలో విలన్ పాత్రలో బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్, కథానాయికగా జాన్వీకపూర్ నటించారు. వీరితో పాటు రెండో భాగంలో మరికొందరు బాలీవుడ్ తారలు భాగమవనున్నారని ఆయన చెప్పారు. 'దేవర 2'లో కొన్ని అతిథి పాత్రలు ఉన్నాయి. అవి కథలో చాలా కీలకంగా ఉంటాయి. రణ్‌వీర్‌సింగ్, రణ్‌బీర్‌కపూర్ లాంటి బాలీవుడ్ స్టార్స్ ఆ పాత్రల్లో నటిస్తే బాగుంటుందని నాకు అనిపిస్తోంది. ఇది నా వ్యక్తిగత అభిప్రాయం మాత్రమే. జరుగుతుందో లేదో తెలియదు కాబట్టి ఇప్పుడే దీని గురించి నేను ఎక్కువ మాట్లాడ కూడదు. కొంతమంది తెలుగు, తమిళ హీరోలు అయినా ఆ పాత్రలు పోషిస్తే బావుంటుంది. వారి పేర్లు చెబితే ఇప్పటి నుంచే ఊహాగానాలు మొదలవుతాయి కాబట్టి చెప్పడం లేదు. త్వరలోనే వివరాలు ప్రకటిస్తాం' అన్నారు.



వశిష్ట దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న 'విశ్వంభర' సెట్స్‌లో సందడి నెలకొంది. శుక్రవారం వెంకటేశ్, దర్శకుడు అనిల్ రావిపూడి ఈ మూవీ సెట్స్‌కు వచ్చారు. ఈ సందర్భంగా చిరంజీవితో కలసి వెంకటేశ్, అనిల్ రావిపూడి, మీనాక్షీ చౌదరి, ఐశ్వర్య రాజేశ్ దిగిన ఫొటోలు సోషల్‌మీడియాలో వైరల్ అయ్యాయి.

రాజకీయాల్లోకి సాయాజీ షిండే



వెండితెరపై విలన్, కమెడియన్ పాత్రల్లో నటించి తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన మరాఠా నటుడు సాయాజీషిండే రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. శుక్రవారం ఆయన మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్‌పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ (నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ)లో చేరారు. అజిత్‌పవార్ స్వయంగా కండువా కప్పి సాయాజీ షిండేను పార్టీలోకి ఆహ్వానించారు. అజిత్‌పవార్ పనితీరు నచ్చి ఎన్సీపీలో చేరాలని నిర్ణయించుకున్నట్లు షిండే తెలిపారు. త్వరలో మహారాష్ట్రలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్సీపీ తరఫున ప్రచారం చేయడంతో పాటు సాయాజీ షిండే ఎమ్మెల్యేగా బరిలో నిలవనున్నారని సమాచారం.

రేసర్‌గా నిఖిల్



సుధీర్ వర్మ దర్శకత్వంలో నిఖిల్ సిద్ధార్థ్, రుక్మిణీ వసంత్ జంటగా నటిస్తున్న చిత్రం 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో'. బీ.వీ.ఎస్.ఎన్. ప్రసాద్ నిర్మిస్తున్నారు. శుక్రవారం ఈ సినిమా టీజర్‌ను విడుదల చేశారు. ఇందులో నిఖిల్ రిషి అనే పాత్రలో రేసర్‌గా కనిపించనున్నారు. నవంబర్ 8న సినిమా విడుదల కానుంది. హర్ష చెముడు, దివ్యాంశ కౌశిక్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఎడిటర్: నవీన్ నూలి, సినిమాటోగ్రఫీ: రిచర్డ్ ప్రసాద్.

మెచ్చుకోకుండా ఉండలేకపోతున్నా



బాలీవుడ్ హీరోయిన్ అలియాభట్‌ను కథానాయిక రష్మిక మందన్న పొగడ్తలతో ముంచెత్తారు. శుక్రవారం అలియా నటించిన 'జిగ్రా' చిత్రం విడుదలైంది. ప్రత్యేక ప్రదర్శనకు రష్మిక హాజరయ్యారు. ఈ నేపథ్యంలో అలియా కథల ఎంపిక అద్భుతంగా ఉందని ఇన్‌స్టాగ్రామ్‌లో రష్మిక మెచ్చుకున్నారు. 'అలియా నువ్వు మాకు దొరకడం ఓ వరం. నటిగా నీలోని ప్రతిభను మెచ్చుకోకుండా ఉండలేకపోతున్నాను. విభిన్నమైన కథలతో ప్రేక్షకులను అలరిస్తున్నందుకు ధన్యవాదాలు. ఇలానే మరెన్నో గొప్ప చిత్రాల్లో ప్రేక్షకులను అలరించాలి' అని ఆకాంక్షించారు.

గొప్ప చిత్రాల్లో ఒకటిగా నిలుస్తుంది



మలయాళ నటుడు దుల్కర్ సల్మాన్ నటించిన చిత్రం 'లక్కీ భాస్కర్'. వెంకీ అట్లూరి దర్శకత్వంలో సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. మీనాక్షీ చౌదరి కథానాయికగా నటిస్తున్నారు. ఈ నెల 31 సినిమా విడుదలవుతోంది. శుక్రవారం ఈ చిత్ర దర్శకుడు, నిర్మాత మీడియాతో ముచ్చటించారు. ఈ సందర్భంగా నిర్మాత సూర్యదేవర నాగవంశీ మాట్లాడుతూ "త్వరలోనే సినిమా ట్రైలర్‌ను విడుదల చేయనున్నాం. సినిమా అవుట్‌పుట్ అద్భుతంగా వచ్చింది. ఈ మధ్య కాలంలో తెరకెక్కిన గొప్ప చిత్రాలలో ఇది ఒకటిగా నిలుస్తుంది. విజయంపై పూర్తి ధీమాతో ఉన్నాం" అని చెప్పారు. "ఇది 1980-90ల కాలంలో జరిగిన కొన్ని వాస్తవ సంఘటనలను ఆధారంగా చేసుకుని రాసుకున్న కల్పిత కథ. ఇప్పటిదాకా నేను తీసిన సినిమాల్లో ఇది ప్రత్యేక చిత్రంగా నిలుస్తుంది. సినిమా సాంకేతికంగా ఉన్నతంగా ఉంటుంది" అని దర్శకుడు వెంకీ అట్లూరి చెప్పారు.

Printed and published by Koganti Venkata Seshagiri Rao, on behalf of Aamoda Publications Pvt. Ltd., Printed and Published at Aamoda Press,Arjalabai(vill),Survey No:1617,Addanki Byepass Road, Nalgonda-508001, Ph No:-08682-248455,248244 Editor : K. Srinivas .
RNI No. APTEL/2004/13036 . Managing Director : Vemuri Radha Krishna Founder : K.L.N.Prasad


people MEDIA FACTORY
CHITRALAYAM
DONEPUDI CHAKRAPANI
PRESENTS
మన కుటుంబం మొత్తం 'విశ్వం'
చిత్రం చూస్తూ కడుపుబ్బా నవ్వుతూ సంతోషంగా
"దసరా" పండగ చేసుకుందాం
ALL INDIA
RELEASE BY
SRI
TIRUMALA
TIRUPATI
VENKATESWARA
FILMS
MACHO STAR
GOPICHAND
IN
విశ్వం
A SREENU VAITLA FILM
T G VISHWA PRASAD VENU DONEPUDI
VIVEK KUCHIBHOTLA KONDAL JINNA KRITHI PRASAD K.V. GUHAN
CHAITAN BHARADWAJ GOPI MOHAN BHANU - NANDU PRAVEEN VARMA AMAR REDDY KUDUMULA KIRAN KUMAR MANNE
RAVI VERMA KOLLI SUJITH KUMAR ADITYA CHEMBOLU KONGARAPI RAMBABU VAMSI SHEKAR
TIPS
TELUGU